| Publication : Andhrajyothi | Subject : AVI Press Conference Chennai |
|---|---|
| Date of Publish : 16th July 2018 | Edition :Chennai |

ఆంధ్రజ్యోతి

# రాష్ట్రంలో ఈ-సిగరెట్లపై నిషేధం విధించకండి

## ఏవీఐ డిమాండ్

టి.నగర్, జూలై 13 : ధూమపానప్రియులను ఆ దురలవాటుకు దూరం చేస్తున్న ఈ-సిగరెట్లను తమిళనాట నిషేధించడం తగదని అసోసియేషన్ ఆఫ్ వేపర్స్ ఇండియా (ఏవీఐ) డైరెక్టర్లు సంయుక్తంగా డిమాండ్ చేశారు. చెన్నైలో శుక్రవారం ఉదయం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో 12 కోట్ల మందికిపైగా ధూమపాన ప్రియులు ఉన్నారని, ఈ సంఖ్య రోజురోజుకూ పెరు గుతున్నదే తప్ప తగ్గడం లేదని, ఈ పరిస్థితుల్లో వారికి ప్రత్యామ్నా యంగా ఆరోగ్యానికి హాని కలిగించని ఈ- సిగరెట్లు వాడుకలోకి వచ్చాయని తెలిపారు. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆరోగ్యశాఖ మంత్రి విజయభాస్కర్ రాష్ట్రంలో ఈ - సిగరెట్లను నిషేధించే ప్రతిపాదన ఉందని ప్రకటించారని, ఆ యోచనను మానుకోవాలని తాము విజ్ఞప్తి చేస్తున్నామని అసోసియేషన్ ఆఫ్ వేపర్స్ ఇండియా డైరెక్టర్లు సామ్రాట్ చౌద రి, ప్రతీక్ గుప్తా తెలిపారు. ఇప్పటికే కర్ణాటక, జమ్మూకశ్మీర్, బీహార్, పంజాబ్ సహ ఎనిమిది రాష్ట్రాలలో ఇ-సిగరెట్లపై నిషేధం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ-సిగరెట్లు ఆరోగ్యా నికి హాని కలిగించవని, ధూమపానప్రియులకు ప్రత్యామ్నాయ వస్తువు ఇదేనని పలు సర్వేలలోనూ వెల్లడైందన్నారు. కేన్సర్ వంటి రోగాలను కలిగించే సిగరెట్లు, బీడీల అమ్మకాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు నికోటిన్ రహిత, ఆరోగ్యానికి కీడు చేయని ఈ-సిగరెట్లను వాడకంపై నిషేధం విధించడం భావ్యం కాదని అన్నారు. ఈ- సిగరెట్ల వల్ల ఎలాంటి రోగాలు రావని నిరూపించేలా తమ వద్ద నున్న 1200లకు పైగా రిసెర్చ్ డాక్యుమెంట్లను సమర్పించి రాష్ట్రంలో వాటిని నిషేధించవద్దని ఆరోగ్యశాఖ కార్యదర్శి రాధాకృష్ణన్‌ను కలుసుకుని వినతి పత్రా న్ని సమర్పిస్తామన్నారు. నిషేధం కన్నా నియంత్రణలు సూ చించి ఈ- సిగరెట్ల విక్రయాన్ని అనుమతించడం అత్యు త్తమ మార్గమని వారన్నారు. సమావేశంలో సభ్యుడు సతీష్ రఘు పతి, ఆ సంఘం తరపు న్యాయవాది పింగల్‌ఖాన్ పాల్గొన్నారు.



ఈ-సిగరెట్లపై జరిపిన సర్వేనివేదికను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ ఆఫ్ వేపర్స్ ఇండియా డైరెక్టర్లు